చంద్రశేఖర్ ఆశయాలు సాధించాలని 1996-97 పదవ తరగతి కలిసి చదువుకున్న విద్యార్థులు అన్నారు. బుధవారం మండలంలోని చిలుకూరు గ్రామానికి చెందిన అంబటి చంద్రశేఖర్(43) ఇటీవల మృతిచెందగా.. మృతుని బాల్యమిత్రులు వెంటనే స్పందించి లక్ష రూపాయలతో దశదిన కర్మను చేశారు. ఈ కార్యక్రమంలో చిరుకాల మిత్రులు ఎస్‌కే సొందుమియా, సిరాపురపు శ్రీను, బాలబోయిన రాంబాబు, అనంతరపు గోవిందాచారి, మాధవరపు తిరుమల్, ఎస్‌కె పాషా పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-నూతనకల్

ఎస్సీ వర్గీకరణను శాసనసభలో ఆమోదించడం పట్ల ఎమ్మార్పీఎస్ నాయకులు హర్ష వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేలు చిత్రపటాలకు బుధవారం మండల కేంద్రంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వాన్ని నిర్లక్ష్యం వల్ల వర్గీకరణ వాయిదా పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నకరికంటి వెంకన్న ,పాల్వాయి నాగరాజు, ఇరుగు కిరణ్, బత్తుల నాగమల్లు, నకరికంటి మధు, పాల్వాయి కార్తీక్, కందుకూరి శ్రీకాంత్, పాల్వాయి మధు, బత్తుల రమేష్, ములకలపల్లి గణేష్, ఇరుగు మల్లయ్య, పాల్వాయి రాఖీష్, పాల్వాయి శ్రీను పాల్వాయి నాగార్జున బత్తుల సురేష్ నాకరికంటి శ్రవణ్ ఇరుగు వెంకయ్య తదితరులు పాలుగోన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-తుంగతుర్తి

ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి సమక్షంలో గ్రంథాలయ మాజీ ఛైర్మెన్ గోపగాని రమేష్ ఆధ్వర్యంలో 50 మందికి పైగా కార్యకర్తలు ఆయా పార్టీలకు రాజీనామా చేసి బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ మేరకు జగదీశ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండాగానీ రాములు గౌడ్. గుండాగానీ దుర్గయ్య, పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్, వహిద్ లతిబ్, గోపగాని వెంకన్న పాల్గొన్నారు.

ప్రయోగ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలి

నవతెలంగాణ-కొండమల్లేపలి

ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర వార్షికోత్సవ ప్రయోగ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని డిఇసి సభ్యులు ఇస్మాయిల్ అన్నారు. బుధవారం కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో శ్రీ కాంతి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసినటువంటి ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసి పరీక్షకు హాజరైనటువంటి విద్యార్థుల వివరాలను పరిశీలించి సెంటర్ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. వీరి వెంట స్కాడ్ సభ్యులు నుస్రత్ జాన్, జఫీరుద్దీన్, శ్రీనివాస్, శిరీష, కళాశాల ప్రిన్సిపల్ దుండిగళ్ళ అశోక్, ఎర్ర మాద గోవర్ధన్ రెడ్డి తదితరులున్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-మద్దిరాల

మండలంలోని కుక్కడం లోని లిటిల్ బర్డ్స్ ప్రవేట్ పాఠశాలో బుధవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.పాఠశాల లోని విద్యార్థులు వివిధ పాత్రలను నిర్వహించారు.ఉదయం వివిధ పాత్రలలో పాల్గొన్న విద్యార్థులు భారీగా కార్లతో ర్యాలీగా గ్రామంలో తిరుగుతూ ప్రజలకు అభివాదం చేస్తుంటే చూపరులను విశేషంగా ఆకట్టుకుంది.అనంతరం పాఠశాల లో ఏర్పాటు చేసిన బహుమతుల ప్రదానోత్సవం లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల కరస్పండెంట్ స్వామీదాస్ యాదవ్ బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాసుదేవ్,జయ,విజిత తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలు

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జిల్లాకేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో బుధవారం ఇంటర్ విద్యార్థులకు ఏబీవీపీ భువనగిరి శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతుల సందర్భంగా క్రీడోత్సవాలు నిర్వహించారు.పోటీలను ఆ సంఘం ప్రాంత సహా సంఘటనకార్యదర్శి విష్ణువర్ధన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ సుర్వి మణికంఠ, యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ జూపల్లి దీపిక, నగర కార్యదర్శి గద్ద నితిన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అరవింద్, హర్షవర్ధన్ అభి మని సాయి,దీపక్,సాయి లు పాల్గొన్నారు.


బీసీ కులగణన మళ్లీ నిర్వహించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపాలిటీ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద బుధవారం బీసీ కులాల ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కులగనడం మళ్ళీ నిర్వహించాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన బీసీ కులగణన తప్పుల తడకగా ఉందని బీసీ కులాల్లో ఉన్న 132 కులాలకు అన్యాయం చేసేలా కులగనణ జరిగిందని, రోజురోజుకు బీసీ జనాభా పెరుగుతూ ఉంటే ఆయా కులాల్లో తక్కువ చేసి చూపించడం రాజ్యాంగ పలాలను అందకుండా చేయడంలో కుట్ర జరిగిందన్నారు. మళ్లీ సక్రమంగా కులగనణ జరిపించి బీసీ రిజర్వేషన్ల శాతాన్ని పెంచాలని డిమాండ్ చేశారు.లేనియెడల పెద్ద ఎత్తున అన్ని కులాలు ఏకమై రాజ్యాధికార దిశగా పోరాటానికి సంసిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సామాజిక తెలంగాణ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు కొత్తగట్టు మల్లయ్య, బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగరి బ్రహ్మం, పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు చింతకింది మురళి, కొండ స్వామి, కడెం లింగయ్య, చిలుక ప్రకాష్, సోమనారాయణ, పులిమామిడి బిక్షం, సత్యం, నాగరాజు, దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట



కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల వలె కృషి చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ,పబ్లిక్ క్లబ్ సెక్రటరీ కొప్పుల వేణారెడ్డి, డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ లు అన్నారు. బుధవారం స్థానిక వైట్ హౌస్ లో ఆత్మకూరు (ఎస్)మండలం ఇస్తలాపురం గ్రామ పార్టీ శాఖ నూతన ఏర్పాటు సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలన్నారు. అనంతరం పార్టీ నాయకులను పూలమాలలు శాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు బీసు లింగయ్య గౌడ్, కంచర్ల లింగారెడ్డి, ముఖ్య సలహాదారులు సాగి లక్ష్మణ్ రావు, గంధం సత్తయ్య గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు కప్పల చంద్రశేఖర్ గౌడ్, ఉపాధ్యక్షులు ఇరుగు మల్లయ్య దాసరి మహేష్, ప్రధాన కార్యదర్శి దామనూరి శ్రీనివాస్, మున్నా లింగయ్య, కోశాధికారి రాచకొండ మధు గౌడ్, కార్యదర్శి షేక్ రఫీ, నాయకులు శివ శ్రీను గౌడ్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మార్వో

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 141 పడమర భాగం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని బుధవారం ఎమ్మార్వో హరిప్రసాద్ పోలింగ్ కేంద్రంలో మౌళిక వసతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ప్రధానోపాధ్యాయులు దామెర శ్రీనివాస్, ఆర్ఐ మగ్దుం బాబా పాల్గొన్నారు.

రైతు జేఏసీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండల రైతు జేఏసీ ఆధ్వర్యంలో సాగు జలాల కోసం బుధవారం మండలకేంద్రంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. రాజపేట మండలానికి కాలేశ్వరం 15వ, ప్రాజెక్టు ద్వారా గొలుసుకట్టు చెరువులన్నీ నింపి సాగునీరు అందించాలని రైతులను మోసం చేయవద్దని జేఏసీ అధ్యక్షులు ఎర్రగోకుల జస్వంత్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో బీరయ్య, సిద్దులు, లక్ష్మయ్య పుల్లయ్య పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులు 8 గంటల పనిదినం పాటించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

భవన నిర్మాణ కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశం మల్కాజ్‌గిరి నర్సింహ అధ్యక్షతన నిర్వహించారు.చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలో బుధవారం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు సంఘటితంగా ఉండి సమిష్టి నిర్ణయంతో పనిచేయాలని సూచించారు. ఇతర ప్రాంతాల నుండి వచ్చిన కార్మికులు కూడా ఎనిమిది గంటల పని దినం పాటించాలని కోరారు., ప్రభుత్వ అధికారులు భవన నిర్మాణ కార్మికుల పట్ల స్పందించి ప్రమాదాలు జరిగినప్పుడు సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి అంజయ్య, బదులమల్లయ్య, చిలువేరు భిక్షపతి ,యాదగిరి, మల్కాజ్‌గిరి భిక్షపతి, దౌడి పాండు, చామట్ల శంకర్, పార్టీ సత్తిరెడ్డి పాల్గొన్నారు.

డ్రగ్స్ సైబర్ నేరాలపై అవగాహన



నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

ఎస్పీ ఆదేశాల మేరకు హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు, ఎస్సై ముత్తయ్య మండల పరిధిలోని లింగగిరి ప్రభుత్వ పాఠశాలలో డ్రగ్స్, సైబర్ నేరాలపైన పోలీసు కళాబృందంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై ముత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులు, యువత సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురికావద్దన్నారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని అన్నారు. సామాజిక మాధ్యమాలకు, రక్షణగా బలమైన పాస్‌వర్డు పెట్టుకోవాలని అన్నారు. అనంతరం పోలీస్ కళాబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాసు, ఎఎస్ఐ రమేష్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరెడ్డి, కానిస్టేబుల్ జహీరుద్దీన్, హోంగార్డు గురవయ్య, పోలీసు కళాబృందం, ఇంచార్జి యల్లయ్య, గోపయ్య గురులింగం, ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

ఆత్మీయ భరోసా పథకాన్ని అర్హులకు అందించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అర్హులైన పేదలకు అందించాలని మండలంలోని బాధలాపురం గ్రామస్తులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట గ్రామస్తులు ధర్నా చేపట్టి నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో భూమి లేని నిరుపేదలకు పథకానికి అర్హులు చేయకుండా అధికారులు తమ ఇష్టానుసారంగా అనర్హులకు పథకాన్ని వర్తింప చేస్తున్నారని ఆరోపించారు. ఇటీవల నిర్వహించిన గ్రామ సభలో ఏర్పడిన అవకాశావతాలపై విచారణ చేపట్టి గ్రామంలో తిరిగి సర్వే చేసి నిరుపేదలను గుర్తించి ఆత్మీయ భరోసా పథకాన్ని వర్తింపజేయాలని వారు కో రారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మేడి మరియమ్మ, రూప, శైలజ, సరోజన, వెంకమ్మ, శిరీష, లలిత, విజయ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెద్దగట్టు జాతరకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

- అన్ని శాఖల అధికారులతో గుట్టపై సమీక్ష
- పోలీసులు ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి సారించాలి
- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ-చివ్వెంల

పెద్దగట్టు శ్రీ లింగమంతుల స్వామి జాతర మరికొద్ది రోజుల్లో జరగనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. బుధవారం సూర్యాపేటలోని దురాజ్ పల్లి పెద్దగట్టు వద్ద సంబంధిత శాఖల అధికారులతో జాతర ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పోలీస్ సిబ్బంది పెద్దగట్టు వద్ద బందోబస్తు ఏర్పాటు పకడ్బందీగా ఉండాలని, అన్నిచోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అలాగే పార్కింగ్ ప్రదేశాలు వద్ద, ట్రాఫిక్ నియంత్రణ, చేయుటకు ప్రత్యేక సిబ్బందిని కేటాయించాలని సూచించారు. అలాగే భక్తుల కొరకు ప్రవేశ ద్వారాలు నిష్క్రమణ ద్వారాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, విఐపిల కోసం ప్రోటోకాల్



అధికారిని నియమించాలని డీఎస్పీ రవికుమార్‌ను ఆదేశించారు. యాదవ పెద్దలకు సాంప్రదాయ వస్తువులు, బట్టలు ఏర్పాటు చేయవలసిందిగా ఆర్డీవో వేణుమాధవ్‌కు కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ కమిషనర్ శానిటేషన్, రోడ్లకు ఇరువైపున ఉన్న బుషెస్ తొలగింపు అలాగే తాత్కాలిక మరుగుదొడ్ల నిర్మాణం, గట్టుకు చుట్టుపక్కల ఏర్పాటును కమిషనర్ పరిశీలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు, అలాగే వైద్య సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని డీఎంఅండ్ హెచ్ఓ కోటాచలంకు ఆదేశించారు. ఈసారి జాతరకు 16వ తేదీన సాయంత్రం నుండి 18వ తేదీ వరకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారని ఈవో కుశలయ్య తెలిపారు. జాతర సమయంలో మీడియా మిత్రులకు అన్ని ఏర్పాట్లు చూడాలని అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు ,అన్ని కార్యక్రమాలను విడియో కవరేజీ, పోస్టర్ల ముద్రణ, అన్ని ప్రాంతాలకు గోడపత్రికలు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు, లింగమంతుల స్వామి ట్రస్ట్ బోర్డు చైర్మన్ పోలబోయిన నరసయ్య యాదవ్, ఆర్డిఓ వేణుమాధవ రావు, సిపిఓఎల్ కిషన్, డీఎస్పీ రవికుమార్, కోటాచలం, డిపిఓ నారాయణరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఎండోమెంట్ ఈవో కుశలయ్య, కలెక్టరేట్ ఎవో సుదర్శన్ రెడ్డి, పద్మారావు, తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, కృష్ణయ్య, పంచాయతీరాజ్ ఈఈ మాధవి, ఏఈ రాహుల్, ఈఈ ఆర్డబ్ల్యూఎస్ శ్రీనివాసరావు, గ్రిడ్ అరుణాకర్ రెడ్డి, డిటిఓ సురేష్ రెడ్డి , ఫైర్ ఆఫీసర్ నారాయణ, డిఎంఆర్‌టీసీ డి సుందర్ పాల్గొన్నారు.

పదోతరగతి పరీక్షలపై అవగాహనా సదస్సు



నవతెలంగాణ-చింతలపాలెం

10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల పై జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్టు జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు మోర్తాల నాగిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం ఉదయం 10 గంటలకు చింతలపాలెం మండల కేంద్రంలో మండలంలో ఉన్న ప్రతి పాఠశాలలో 10వ తరగతి చదివే విద్యార్థులకు పబ్లిక్ ఎగ్జామ్ పై అవగాహన సదస్సు వరల్డ్ రికార్డు ఇన్ మైండ్ పవర్ మోటివేషనల్ స్పీకర్ అండ్ ఆథర్ శ్రీ టి వేణుగోపాల్ రెడ్డి నిర్వహించినట్టు తెలిపారు. అనంతరం మండలంలో ఉన్న ప్రతి పాఠశాల నుండి ముగ్గురు మెరిట్ విద్యార్థులకు మెడల్స్ బహుమతిగా ఇవ్వబడునని, ప్రతి పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీ శ్రీనివాస రావు, ఎస్సై ఎన్ అంతిరెడ్డి, ఎంపీడీవో శ్రీ భూపాల్ రెడ్డి, శ్రీ గాయత్రి కాలేజీ జోనల్ ఇంచార్జ్ రామినేని ప్రసాద్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తమ్మారం స్కూల్ పవన్, ప్రతిభ స్కూల్ వేణు, శ్రీమతి సీతా మెమోరియల్ స్కూల్ వెంకటేశ్వరరావు, వివిధ పాఠశాల నుంచి వచ్చిన అధ్యాపకులు, షేక్ మబ్బులు పాషా ఎస్.కె మై బెల్లి, కార్యదర్శులు ఆర్ శ్రీకాంత్, గంజి హనుమంతరావు, పల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నులిపురుల నివారణపై అవగాహన

నవతెలంగాణ-మునగాల

మండలంలోని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధ్వర్యంలో బుధ వారం జాతీయ నులిపురుగుల ని వారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి వినయ్ కుమార్ మా ట్లాడుతూ ఈ నెల10నుంచి నిర్వ హించే జాతీయ నులిపురుగుల నివారణ నిర్వహించనున్నట్లు తెలిపారు. 1నుండి 19 సంత్సరాల పిల్లలలో ఎక్కువగా పరాన్నజీవి ద్వారా నులిపురుగులు. కొంకో పురుగులు. ఎలిక పాములు సంక్రమిస్తాయన్నారు. నివారణకు1నుండి 2సంత్సరాల పిల్లల కుసగం మాత్ర,2నుండి 19సంత్స రాల పిల్లలకు ఒక అల్బెండ జోల్ 400 ఎం.జి మాత్రలు వేయాలన్నారు. అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలో అంగన్వాడీ కేంద్రంలో ఈ మాత్రలు పంపిణీ చే యనున్నట్లు తెలిపారు.వ్యక్తి గత పరిసరాల పరిశుభ్రత పాటించా లని సూచించారు.ఈ కార్యక్రమం లో ఆరోగ్య విస్తరణ అధికారి భా స్కర్ రాజు,హెల్త్ అసిస్టెంట్ రామ కృష్ణ,పలువురు ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, పాల్గొన్నారు

అమెరికాలోని భారతీయ విద్యార్థులను ఆదుకోవడంలో కేంద్రం విఫలం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనుసరిస్తున్న విధానాల వల్ల అమెరికాలో చదువుకుంటున్న భారతీయ విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఏఐఎంఐఎం జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఫరూక్ అన్నారు. బుధవారం సబ్ కలెక్టర్ నారాయణ అమిత్‌కు ఆయన వినతిపత్రం అందజేసి మాట్లాడారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అమెరికాలో చదువుకుంటున్న భారతీయ విద్యార్థులను అక్రమంగా తిరిగి పంపిస్తుండడం పట్ల విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఈ విషయంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, విదేశాంగ మంత్రిత్వ శాఖ పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా విదేశాంగ మంత్రి కిరణ్ రిజుజు స్పందించి భారతీయ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తాలపల్లి సురేష్, వజ్రగిరి అంజయ్య, గణేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు 42శాతం రిజర్వేషన్ ప్రకటించడం పట్ల హర్షం

నవతెలంగాణ-మద్దిరాల

తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో కుల గణన చేసి రిజర్వేషన్లు ప్రకటించడం దేశం లోనే తెలంగాణ రాష్ట్రం మొదటి ధని అన్నారు.రాష్ట్రం లో బీసీలు, ఎస్సీ లు కాంగ్రెస్ పార్టీ వైపే వున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఘనవిజయం తథ్యమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, ఎమ్మెల్యే మందుల సామేల్ ధన్యవాదాలు తెలిపారు.నియోజక వర్గంలో ఎమ్మెల్యే మందుల సామేల్ కు వ్యతిరేకంగా గ్రూప్ రాజకీయాలు చేస్తే సహించమని,నియోజక వర్గం లో కాంగ్రెస్ పార్టీ ఒకటే గ్రూప్ అని ఎవరికైనా పార్టీలో సమస్యలు ఎదురైతే పార్టీలోనే పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ము అంజయ్య, తాళ్ళపల్లి సురేష్,ఏలేటి శ్యాం రెడ్డి, కోడి శ్రీశైలం, కాసిం, ఉమేష్, చెన్ను నాయక్, పొన్నం వెంకన్న, తీగలి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

డప్పుల బహూకరణ

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మండలకేంద్రంలోని ఎంఆర్‌పీఎస్ నిర్వహిస్తున్న వేల గొంతులు లక్ష డప్పులు ప్రదర్శనకు మద్దతుగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గిరికటి నిరంజన్‌గౌడ్ బుధవారం ఎంఆర్‌పీఎస్ నాయకులకు డప్పులు పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ 30 ఏండ్ల నుండి ఎస్సీ వర్గీకరణ కోసం అవిశ్రాంతంగా కృషిచేసిన మంద కృష్ణమాదిగకు పద్మశ్రీ రావడం పట్ల హర్షం వ్యక్తంచేసి అభినందనలు తెలియజేశారు. మంద కృష్ణమాదిగ నిర్వహిస్తున్న వేయి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమానికి బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి, నాయకులు తొర్పునూరి నర్సింహాగౌడ్, ముప్పిడి శ్రీనివాస్‌గౌడ్, నల్పరాజు రమేశ్, తొర్పునూరి మల్లేశ్‌గౌడ్, ఆరుట్ల లింగస్వామి, సురేశ్, సంగిశెట్టి శివ, యాదయ్య బొడ్డు పరమేశ్, నరేశ్ పాల్గొన్నారు.

క్రీడాకారులను అభినందించిన ప్రిన్సిపాల్ తనయ్య

నవతెలంగాణ-మోత్కూర్

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో గ్రీన్‌గ్లో హైస్కూల్‌లో ఈనెల 1న, నిర్వహించిన జిల్లా స్థాయి త్రోబాల్ పోటీలో క్రీడా నైపుణ్యాన్ని కనబరిచిన సెక్రెడ్ హార్ట్ హైస్కూల్ మోత్కూర్‌కు చెందిన క్రీడాకారులు సబ్‌జూనియర్ బాలికలు విభాగములో.టి.ప్రియాంక,పి.మేరీ వర్షిత,ఎస్.అభిగేయిల్,జి.వర్షిణి బాలుర విభాగంలో డీ.గౌతమ్, ఇ.వాసు, కె.హర్షవర్ధన్ ,ఓ . శివస్వామి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడంతో బుధవారం పాఠశాల ప్రిన్సిపాల్.ఎం.తానయ్య,వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ ఝాన్సీ అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తమ, ప్రతిభను చాటుతూ ఉన్నతస్థాయికి ఎదగాలని కోరారు.ఉత్తమ క్రీడాకారిణిగా ప్రియాంక,మెరివర్షిత,గౌతమ్ ఎంపికయ్యారని పాఠశాల పీఈటీ మోత్కూర్ యాదయ్య తెలిపారు.ఎంపికైన క్రీడాకారులను ఎండి.చాంద్‌పాషా, ఉపాధ్యాయులు అభినందించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని వినతి

నవ తెలంగాణ-గరిడేపల్లి

మండల కేంద్రమైన గరిడేపల్లి శివారులో ఉన్న అబ్బిరెడ్డిగూడెం క్రాస్ రోడ్డు వద్ద ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని మండల సీపీఐ(ఎం) కార్యదర్శి షేక్ యాకూబ్ కోరారు. మిర్యాలగూడ - కోదాడ హైవే రోడ్డుపై అబ్బిరెడ్డిగూడెం క్రాస్ రోడ్డు వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరుతూ అబ్బిరెడ్డిగూడెం గ్రామస్తులతో కలిసి ఆయన బుధవారం గరిడేపల్లి ఎస్సై చలి కంటి నరేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్నగర్ హైవే రూట్‌లో అబ్బిరెడ్డిగూడెం క్రాస్ రోడ్డు వద్ద తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని, గత ఏడాది కాలంలో 13 ప్రమాదాలు చోటుచేసుకోగా, 9 మంది మృతి చెందారని తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులతో చర్చించి, ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు కీసర నాగయ్య, దేవవరం సైదిరెడ్డి, గోపతి వీరయ్య, ఎర్రగుంట్ల మాదారు, కడప పెంటయ్య, సంద్ర వీరయ్య పాల్గొన్నారు.

సాగర్‌ను సందర్శించిన శ్రీలంక టూరిజం ప్రమోటర్స్

నవతెలంగాణ-నాగార్జునసాగర్

అంతర్జాతీయ పర్యాట కేంద్రం నాగార్జునసాగర్‌ను బుధవారం నాడు శ్రీలంక దేశపు టూరిజం ప్రమోటర్స్ సందర్శించారు. తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో తెలంగాణ పర్యాటక ప్రాంతాలను శ్రీలంక దేశంలో ప్రమోట్ చేయడానికి అక్కడ దేశపు టూరిజం మరియు ట్రావెల్‌కి సంబంధించిన ప్రతినిధులు బుధవారం నాగార్జునసాగర్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఈ బృందం టూరిజం లాంచీలో నాగార్జున కొండకు చేరుకొని అక్కడ మ్యూజియం ని పునర్ నిర్మిత కట్టడాలైన సింహాల విహారం, మహా స్థూపంను సందర్శించారు. మూడవ శతాబ్దానికి చెందిన తమ దేశపు సింహల విహారాన్ని వారు సందర్శించి సంతోషం వ్యక్తం చేశారు. నాగార్జునకొండ చారిత్రక విశేషాలను స్థానిక టూరిజం గైడు సత్యనారాయణ వారికి వివరించారు .అనంతరం బుద్ధవనం ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధవనం ఈవో శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర లు స్వాగతం పలికారు. అక్కడ ఈ బృందానికి బుద్ధ వనం కన్సల్టెంట్ చారిత్రక నిపుణులు ఈమనీ శివనాగిరెడ్డి బుద్ధవనం విశేషాలను వారికి తెలియజేశారు. గురువారం నాడు తెలంగాణ రాష్ట్రం లోని నేలకొండపల్లి , ఫణిగిరి బౌద్ధ ప్రాంతాలను సందర్శించి వరంగల్ జిల్లాకు చేరుకుంటారు.



వరంగల్ ,హనుమకొండ లోని చారిత్రక ప్రదేశాలను ,దేవాలయాలను సందర్శించిన అనంతరం హైదరాబాదులోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తారు. శ్రీలంక దేశపు పర్యాటకులను తెలంగాణలోని పర్యటక ప్రాంతాలను సందర్శించే విధంగా శ్రీలంక ట్రావెల్ అండ్ టూర్స్ ప్రతినిధులను తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో తెలంగాణ పర్యాటక ప్రాంతాల సందర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.. వీరితోపాటు తెలంగాణ టూరిజం అసిస్టెంట్ మేనేజర్ సాయిరాం, శ్రీలంక ఎయిర్లైన్స్ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

ఫారెస్ట్ చెక్ పోస్ట్‌ను పరిశీలించిన డీఎఫ్ఓ



నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ అటవీ డివిజన్ పరిధిలోని అటవీశాఖ చెక్ పోస్టులను బుధవారం నాడు నల్గొండ జిల్లా డిస్ట్రిక్ ఫారెస్ట్ ఆఫీసర్ రాజశేఖర్ సందర్శించి పరిశీలించారు. నాగార్జునసాగర్ హిల్ కాలనిలోని అటవీ శాఖ కార్యాలయం వద్ద ఉన్న ఫారెస్టు చెక్పోస్ట్ ను, నెల్లికలు ఫారెస్ట్ సెక్షన్ సమీపంలోని సమ్మక్క సారక్క దేవాలయ వద్ద ఉన్న అటవీశాఖ చెక్పోస్టులను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ రెండు చెక్పోస్టులను నూతనంగా సాగర్ ఫారెస్ట్ డివిజన్ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్మించారు. అమ్రాబాద్ ఫారెస్ట్ డివిజన్ పరిధిలోని నాగార్జునసాగర్ అటవీ విభాగంలోకి వచ్చే వాహనాలకు ఈ చెక్ పోస్ట్ ల వద్ద వాహనాలను బట్టి రుసుం చెల్లించవలసి ఉంటుంది. ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన ఈ అటవీశాఖ చెక్ పోస్టులను త్వరలోనే ప్రారంభించనున్నారు.

సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-మిర్యాలగూడ

అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అమలు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి ఎస్సి ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు కేతవత్ శంకర్ నాయక్, పిసిసి డిలీగేట్ మెంబర్ చిరుమరి కృష్ణయ్య మాట్లాడుతూ మాదిగల చిరకాల కోరిక అయిన ఎస్సీ ఎ బి సి డి లుగా వర్గీకరణ చేయాలని డిమాండ్‌తో గత 30 ఏళ్లుగా ఎన్నో ఉద్యమాలు చేస్తే కాంగ్రెస్ పార్టీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టిన వారి కళను నెరవేర్చారన్నారు. బలహీన వర్గాలకు న్యాయం కూర్చే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. గత ప్రభుత్వంలో వర్గీకరణ చేయమని అడిగితే సభ నుండి గెంటేసినటువంటి సందర్భం లో ఈరోజు అదే అసెంబ్లీలో ఈ యొక్క వర్గీకరణ బిల్లును అమలు చేయడం చారిత్రక నిర్ణయం అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



తలకొప్పుల సైదులు, పొదిలా శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, దళిత సంఘం రాష్ట్ర నాయకులు మాజీ కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్ , ఉబ్బపల్లి కాశయ్య, సలీం, అరిఫ్, బసవయ్య, పొలగాని వెంకటేష్, మాజీ కౌన్సిలర్ మోయిస్, ఉపపల్లి రాజశేఖర్, ఊర రామకృష్ణ, పుట్టపాక బిక్షం, దైద రవి, దైద సురేష్, కుక్కల సురేష్, బొంగరాల కిరణ్, వెంకటేష్, రాము, నరేష్, పనుగోతు మాల్సూర్,దిరావత్ లింగ నాయక్, ఇస్లావత్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు..

తెలంగాణ చేనేత అభయహస్త పథకం అమలుకు మార్గదర్శకాలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

తెలంగాణ చేనేత అభయ హస్తం పథకం అమలుకు ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసినట్లు చేనేత జౌళి శాఖ రీజినల్ డైరెక్టర్ పద్మ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ చేనేత అభయహస్త పథకం (పొదుపు నిధి) కింద "తెలంగాణ నేతన్న పొదుపు పథకం" లక్ష్యం అన్నారు. జియో ట్యాగ్ చేయబడిన మగ్గాలకు చేనేత కార్యకలాపాలలో నిమగ్నమైన నేత, అనుబంధ కార్మికులకు పొదుపు మరియు పొదుపు అలవాటును పెంపొందించడం , సామాజిక భద్రతను అందించడం అన్నారు. జియో ట్యాగ్ చేయబడిన సహకార, సహకారేతర చేనేత మగ్గాలపై (రంగు వేయడం,కట్టడం, డిజైన్ చేయడం, వార్పింగ్, వైండింగ్, సైజింగ్ మొదలైనటువంటి) వంటి నేత, అనుబంధ పనులలో నిమగ్నమైన అన్ని చేనేత కార్మికులు అనుబంధ కార్మికులకు ఈ పథకం వర్తిస్తుందనారు. ప్రీలూమ్ , ప్రిపరేటరీ పనులు, డైయింగ్ ట్రైయింగ్ , డిజైనింగ్ ,వార్పింగ్ , వైండింగ్ , అనుబంధ నేత వంటి పనులలో నిమగ్నమై ఉన్న వారు ఆధార్ ప్రకారం 18 సంవత్సరాలు పైబడిన వారు , జియో ట్యాగ్ చేయబడిన మగ్గాలకు అనుసంధానించబడిన వారు, చేనేత నేత , ప్రీ-వీవింగ్, ప్రిపరేటరీ పని ద్వారా వారి వార్షిక ఆదాయంలో కనీసం 50శాతం సంపాదిస్తారని, బ్యాంక్ ఖాతాకు ఆధార్ లింక్ తప్పనిసరి అన్నారు. దరఖాస్తుల స్వీకరణ ఫిబ్రవరి 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని, 16వ తేదీన దరఖాస్తుల ధృవీకరణ 16.02.2025 నుండి ప్రారంభమవుతుంది.దరఖాస్తుల సరైన ధృవీకరణ తర్వాత పథకం కింద నమోదులు ప్రారంభమవుతాయనారు. సభ్యుడు తన చేనేత కార్యకలాపాల నుండి నెలవారీ సగటు వేతనాన్ని ప్రకటించాలి, దానిపై ఆర్డి -1, ఆర్‌డి-2 ఖాతాలకు నెలవారీ వాయిదా నిర్ణయించబడుతుందనారు. నేత కార్మికుడికి నెలకు గరిష్ట వేతన పరిమితి రూ.15,000 తో సరిపోలిక వాటాపై కేటగిరీ వారీగా పరిమితిని కొనసాగించవచ్చనారు. పూర్తి వివరాలకు చేనేత జౌళి శాఖ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

చల్లూరు ప్రాథమిక పాఠశాలకు వంట పాత్రల బహూకరణ

నవతెలంగాణ-రాజపేట

మండలం చల్లూరు గ్రామ ప్రాథమిక పాఠశాలలో మధ్యాన్న భోజన వంట పాత్రలు సరిగా లేక వంటకు ఇబ్బందులు కలుగుతున్న విషయం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ .ఝాన్సీ విజ్ఞాపన మేరకు బీజేపీ సీనియర్ నాయకులు పెంట.రామకృష్ణ తండ్రి పెంట యాదగిరి జ్ఞాపకార్థం కావలసిన పాత్రలు బుధవారం బహూకరించారు. రామకృష్ణ కు ఉపాధ్యాయులు, వంటచేసేవారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెంట సత్యం, తాజా మాజీ ఉపసర్పంచ్ బింగి శ్రీనివాస్, సీనియర్ నాయకులు గంగు రాంచేంద్రారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మాటూరి వెంకటేష్, సీనియర్ నాయకులు పెంట దశరథ, సరిత, సందీప్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు .దాతకు కృతజ్ఞతలు తెలిపారు.

మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-చింతలపాలెం

కేంద్ర బడ్జెట్‌కు ధన్యవాదాలు తెలుపుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారని బీజేపీ మండల అధ్యక్షులు పత్తిపాటి విజయ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి ఆదేశానుసారం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లింగరాజు యాదవ్, బాల వెంకటేశ్వర్లు, పోకల వెంకటేశ్వర్లు, కొమ్ము రమేష్, కొంకాయల మస్తాన్ రెడ్డి, బండారు నాగరాజు, కొత్తూరు వెంకటేశ్వర్లు, కొణతం సత్యనారాయణరెడ్డి, మేకల వెంకటేశ్వర్లు, ఇంటి రవి, ప్రార్థనబోయన విజయ్, కీత శ్రీను, నర్సింగ్ అంజయ్య, విజయ్ భాస్కర్ రెడ్డి, సోమ అంజయ్య, పొల్లా నర్సింహారావు, పోల్నేడి వెంకట నరసింహారావు, రామారావు, సాలె గోపి, వేముల శ్రీను, తమ్మిశెట్టి ప్రదీప్, ఉప్పుతల మధు, ఓర్సు అఖిల్, బండారు సాయి, రాజేష్, తమ్మిశెట్టి రాజా, కొత్తపెల్లి నాగార్జున పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కేతపల్లి

కేతేపల్లి మండలానికి చెందిన మాజీ జెడ్పిటిసి సభ్యురాలు జఠంగి లక్ష్మమ్మ అత్త, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జటంగి వెంకట నర్సయ్య యాదవ్ తల్లి జటంగి లింగమ్మ (90) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఆమె మృతదేహంపై కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పూలమాలవేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భయ ముత్తయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు జటంగి సైదులు ఏర్పుల సోమ లింగం యాదవ్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

ఎంజీయూలో అధికారుల పదవీకాలం పొడిగింపు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో వివిధ విభాగాలలో సేవలందిస్తున్న కొందరు అధికారుల పదవీ కాలాన్ని పొడిగించాలని, ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ సూచనలమేరకు రిజిస్ట్రార్ ఆచార్య అలవాలా రవి ఉత్తర్వులు జారీ చేశారు. పరీక్షల నియంత్రణ అధికారిగా సేవలందిస్తున్న డా జి ఉపేందర్ రెడ్డి ని మరో ఏడాది, ఐ క్యు ఏసి డైరెక్టర్ డా మిరియాల రమేష్, ఆడిట్ సెల్ అడిషనల్ డైరెక్టర్ గా డా వై జయంతి నీ మరో ఏడాది కొనసాగించడమే కాక డా జయంతిని కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ కోఆర్డినేటర్ గా నియమిస్తూ ఆచార్య అలువాల రవి ఉత్తర్వులు జారీ చేశారు.



ఎస్సీ వర్గీకరణ అసెంబ్లీలో తీర్మానం ప్రవేశ పెట్టడం హర్షణీయం

నవతెలంగాణ -పెద్దవూర

తెలంగాణ ప్రభుత్వం అసంబ్లీ లో ఎస్సీ వర్గీకరణకు తీర్మాణం ప్రవేశ పెట్టడం ఎంతో హర్షనీయమని జాతీయ విగ్రహాల వ్యవస్థాపక అధ్యక్షులుఎంఆర్పీఎస్ నాయకులు పులిమాల కృష్ణారావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జాతీయ నాయకుల విగ్రహాల కూడలిలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. 30 ఏళ్ల ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఫలితంగా రెండు రోజుల క్రితం జరిగిన అసెంబ్లీ లో తీర్మానం పెట్టడం ఎంతో సంతోషం అని అన్నారు.మాజీ మంత్రి జానా రెడ్డి ఎమ్మార్పీఎస్ నాయకులతో మాట్లాడుకుంటూ ఎస్సీల వర్గీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం కంపల్సరీ అసెంబ్లీలో వర్గీకరణ అమలు చేయడం జరుగుతుందని చెప్పారని అన్నారు.జానా రెడ్డికి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఏకసభ్య కమిషన్ చైర్మన్ కు వర్గీకరణ కోసం కృషి చేసిన మంత్రులు, శాసనసభ్యులు, వివిధ వాదాల్లో వర్గీకరణకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కుక్క ముడి ముత్యాలు, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ఆడెపు రామలింగయ్య,దున్న వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ నాయకులు నాయకులు మెల్లెపల్లి నరేందర్, హరి,శ్రీనివాస్,వెంకన్నతదితరులు వున్నారు.

సరస్వతీ విగ్రహానికి శంకుస్థాపన

నవతెలంగాణ-చండూర్

మండలంలోని పుల్లెంల గ్రామంలో బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరస్వతీ విగ్రహానికి దాతైనా లోక వెంకటేశ్వర్లు సహకారంతో పాఠశాల హెడ్ మాస్టర్ ఆర్ సరస్వతీ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా సహకరించిన దాతకు పాఠశాల సిబ్బంది,గ్రామ యువకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు,బొడ్డు సతీష్ గౌడ్, పిన్నింటి నరేందర్ రెడ్డి, చెరుకు శివ గౌడ్,కొడతం కిరణ్ కుమార్ రెడ్డి,ఇరిగి శివ కుమార్, ముక్కాముల రాజు, పోలె సురేష్ పాఠశాల సిబ్బంది లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంది పంట అమ్మకానికి ప్రభుత్వం అవకాశం ఇవ్వాలి

నవతెలంగాణ-మోత్కూర్

కంది పంట నమోదు చేసుకొని రైతులకు పంట అమ్మకానికి ప్రభుత్వం అవకాశం ఇవ్వాలని, బీఆర్ఎస్ రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ కొండ సోమల్లు అన్నారు. ఈసందర్భంగా ఆయన బుధవారం మాట్లాడుతూ ఈ సీజన్‌లో చాలా మంది కంది పంట పండించిన రైతులు వారికి సరైన అవగాహన లేక పంటను నమోదు చేసుకోలేక పోయారని, పంట నమోదుకు అవకాశం ఇవ్వాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | ఫిబ్రవరి 06, 2025 | www.navatelangana.com


12న చల్లూరులో మినీ సమ్మక్క సారలమ్మ జాతర

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని చల్లూరు గ్రామంలో సమ్మక్క సారక్క చిన్న పండగ తేదీని బుధవారం గ్రామస్తులు జాతర నిర్వాహకులు నిర్ణయించారు. గ్రామా పంచాయతీ వద్ద అన్నీ కులాల పెద్దమనుషులు, సమ్మక్క సారలమ్మ కమిటీ ఆధ్వర్యంలో మినీ సమ్మక్క సారలమ్మ పండుగ గురించి క్లుప్తంగా మాట్లాడి తేది నిర్ణయించారు. ఈనెల 12న బుధవారం పున్నమి రోజున చల్లూరు శివాలయం నుండి సమ్మక్క సారలమ్మ గుట్టకు ఊరేగింపుగా బయలు దేరి అమ్మవార్లకు పసుపు కుంకుమ తీసుకొని అమ్మవారికి పూజ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. గ్రామప్రజలు, భక్తులు అదిక సంఖ్యలో పాల్గొనాలని అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకొని మినీ సమ్మక్క సారలమ్మ పండుగను విజయవంతం చేయాలని కోరారు.

భద్రావతి భావన ఋషి రథోత్సవంలో ఎమ్మెల్యే వేముల

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని సిరిపురం గ్రామంలోని శివ భక్త మార్కండేయ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం నిర్వహించిన శ్రీ భద్రావతి భావన ఋషి రథోత్సవ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు అప్పం రామేశ్వరం, శ్రీ పార్వతీ పరమేశ్వర దేవస్థానం చైర్మెన్ రాపోలు రమేష్, శివ భక్త మార్కండేయ స్వామి అధ్యక్షులు రాపోలు విశ్వనాథం, ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాసు, ఉపాధ్యక్షులు జెల్లాశ్రీనాథం, కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, జినుకల ప్రభాకర్, మాజీ ఎంపీటీసీలు బడుగు రమేష్, పున్న వెంకటేశం, నకిరేకల్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పున్న అమరేందర్, పున్న ధనుంజయ, పున్న రామ లక్ష్మయ్య, మిర్యాల రామలింగం, భారత మృత్యుంజయ పాల్గొన్నారు.

కోదాడ -జడ్చర్ల హైవేపై అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మిస్తాం

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలో కోదాడ-జడ్చర్ల హై వే నిర్మాణంలో సందర్భంగా కనిపించకుండా పోయిన అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ మ్యాన్ హెూల్స్ వెలికి తీసే పనులను ప్రజారోగ్య శాఖ బుధవారం చేపట్టింది. రోడ్డు నిర్మాణ సమయంలో హై వే అధికారులు నీటి సరఫరా పైప్ లైన్లు, బిఎస్ఎన్ఎల్ కేబుల్స్, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ మ్యాన్ హెూల్స్, పైపు లు ధ్వంసమయ్యాయి. అండర గ్రౌండ్ డ్రెనేజ్ మ్యాన్ హెూల్స్ ధ్వంసం, కనిపించకుండా పోయాయి. వీటిని తిరిగి కనుగొని నిర్మాణం చేసేందుకు ప్రజారోగ్య శాఖ మెటల్ డిటెక్టర్ కనుగొంటున్నామని సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ ఎస్.వెంకటేశ్వర్లు తెలిపారు. సుమారు 10 నుండి 20 వరకు మ్యాన్



హెూల్స్ ఉంటాయని పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణ సమయంలో మున్సిపల్ అధికారులు పట్టించుకొని కారణంగా పూడి పోయాయన్నారు. అదేవిధంగా అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ కింద తాళ్లగడ్డ వద్ద నిర్మించిన మురుగు నీటి శుద్ధి ప్లాంట్ (ఎస్టీపీ) పరిశీలించి మాట్లాడుతూ త్వరలో ప్రారంభిస్తామన్నారు. రెండో 6 ఎంఎల్డి ఎస్టీపినీ త్వరలో నిర్మిస్తామని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రెయినేజీను మరో 90 కిలో మీటర్ల మేర నిర్మించనున్నట్టు తెలిపారు. మిర్యాలగూడ పట్టణానికి మరో 10 ఎంఎల్డి సామర్థ్యం కలిగిన నీటి సరఫరా కోసం 90 కోట్లతో పనులు జరుగుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మనోరమ, వెంకన్న ఎఇఇ సాయితేజ, సైట్ ఇంజనీర్ దాసు, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ పాల్గొన్నారు.



పైపులు వేశారు సరే... నీటి సరఫరా ఎట్లా...

నవతెలంగాణ-రామన్నపేట

మిషన్ భగీరథ పథకంలో భాగంగా ఇంటింటికి నల్ల పైపులు వేశారు సరే.. మంచినీటి సరఫరాను మరువడమే భావ్యంగా లేదని సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు కందుల హనుమంతు, పట్టణ కార్యదర్శి మునుకుంట్ల లెనిన్ విమర్శించారు. ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని పద్మశాలి కాలనీలో వృధాగా ఉన్న వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండేండ్ల నుండి పద్మశాలి కాలనీలో మిషన్‌భగీరథ వాటర్ రావడం లేదని కాలనీవాసులు తీవ్ర మంచినీటి సమస్యను ఎదుర్కొంటున్నారనిఆందోళన వ్యక్తం చేశారు.వేసవికాలం రాకముందే మంచినీటి సమస్య ఎదురుకోవడం బాధాకరమని తెలిపారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని, మైనార్టీ కాలనీలో ఉన్న ట్యాంక్ పైప్‌లైన్ లీకేజీలను అరికట్టాలని డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో సగం ప్రాంతానికి కృష్ణామంచినీరు రావడంలేదని, పైపులు కూడా వేయలేదని తెలిపారు. గ్రామపంచాయతీ అధికారులు చొరవ తీసుకొని కాలనీ ప్రజల ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు గాదె నరేందర్, గొరిగేసోములు, పల్లె సత్యం, అప్పం సంతోష్, గంజి అశోక్, కుందూరు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

పైలెట్ ప్రాజెక్టుగా డ్రోన్ సర్వే

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మున్సిపాలిటీలో అర్బన్ ల్యాండ్ రికార్డ్స్ కోసం పైలట్ ప్రాజెక్టుగా డ్రోన్ సర్వే నిర్వహించేందుకు ముందుగా డిఫెరెన్షియల్ గ్లోబల్ పోసిషనల్ సిస్టమ్ (శాటిలైట్ అనుబంధం)లో ప్రాథమిక సర్వేను ప్రారంభించామని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం సర్వేలో భాగంగా స్థానిక కార్యాలయంలో ఆర్వీ అసోసియేట్స్ ఏజెన్సీ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడుతూ రాష్ట్రంలో 10 మున్సిపాలిటీలు సర్వే పైలట్ ప్రాజెక్టు కోసం ఎంపికయ్యాయని తెలిపారు. 14 బృందాలు సర్వేలో ఉంటాయని తెలిపారు. వారికి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, రెవిన్యూ, మునిసిపల్ శాఖ సిబ్బంది సహకరిస్తారని తెలిపారు. సర్వే అనంతరం ప్రస్తుతం రెవిన్యూ రికార్డుల్లో ఉన్న సర్వే నంబర్లు మారి పోతాయని, టీసర్వే నంబర్లు వస్తాయని, అదే విధంగా ఇంటి నంబర్లు కూడ వస్తాయని ఆయన తెలిపారు. పట్టణాన్ని మూడు భాగాలుగా మినిమం సర్క్యూట్, ఓపెన్ సర్క్యూట్, ప్రజెంట్ సర్క్యూట్ గా చేసి బ్లాక్ మ్యాప్ గా చేస్తారని తెలిపారు. ప్రస్తుత పట్టణ విస్తీర్ణం కాకుండా బఫర్ జోన్ కూడ సర్వే తెలుస్తారని తెలిపారు. ప్రాధమిక సర్వే ఫిబ్రవరి నెలాఖరులోగా పూర్తి చేసి మార్చి ఒకటి నాటికి గచ్చిబౌలిలో శిక్షణ పొందిన డ్రోన్ సర్వేయర్లకు తుది సర్వే కోసం నివేదిస్తారని ఆయన తెలిపారు. సర్వే అనంతరం మారిన టీ సర్వే నంబర్లను రిజిస్ట్రేషన్ కార్యాలయానికి అనుసంధానం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, తహసీల్దార్ ఎస్.హరిబాబు, సర్వే



అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, డిఇఇ వెంకన్న, టిపిఓ సోమయ్య, టీపీఎస్ అంజయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, ఆర్వీ అసోసియేట్స్ ప్రతినిధి ప్రవీణ్ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



బైకు అదుపుతప్పడంతో ఓ యువకుడు మృతి చెందిన ఘటన మంగళవారం చౌటుప్పల్ పట్టణం లింగోజిగూడెంలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మన్మథకుమార్ తెలిపిన వివరాల ప్రకారం..మృతుడు ఇసురు ఉదయ్ తండ్రి రాఘవులు(25) శ్రీకాకుళం జిల్లాలోని ఇచ్చాపురం మండలం మండపల్లి గ్రామసుడు, ఏడాదిన్నర కింద చౌటుప్పల్ మండలంలోని అంకిరెడ్డి గూడెం గ్రామంలోని దివిస్ కంపెనీలో ఫార్మసిస్టుగా పనిచేస్తున్నారు. మంగళవారం ఉదయం అతని స్నేహితులైన రాయితీ రాజేష్,ఉపేందర్,ముగ్గురు కలిసి యాదగిరిగుట్టకు బైక్‌పై వెళ్లి దైవదర్శనం చేసుకుని తిరిగి చౌటుప్పల్‌లోని దివిస్ కంపెనీకి వస్తున్నారు.ఈ క్రమంలో చౌటుప్పల్ టౌన్ దాటిన తర్వాత లింగోజిగూడెం బిడ్జిపై బైకు అదుపుతప్పి కింద పడిపోవడం వల్ల బైకు మధ్యలో కూర్చున్న రాఘవులు ఎగిరిపడి డివైడర్‌కు తగిలడంతో తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు.మిగిలిన స్నేహితులు ఇద్దరికీ గాయాలు అవ్వగా, హైదరాబాద్‌లోని ప్రయివేట్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాయిలర్ పనితీరు ఇంధన సామర్థ్యం భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో మిల్లుల డ్రైవర్లకు వర్క్ షాప్

నవతెలంగాణ-మిర్యాలగూడ



బాయిలర్ పనితీరు ఇంధన సామర్థ్యం భద్రతపై అవగాహన కల్పించేందుకు భారత ప్రభుత్వ వాణిజ్యం పరిశ్రమల మంత్రిత్వ శాఖ (జాతీయ ఉత్పాదక మండలి) నేతృత్వంలో బుధవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో మిల్లుల డ్రైవర్లకు ఒకరోజు ప్రాంతీయ వర్క్ షాప్ ను నిర్వహించారు. నేషనల్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ డిప్యూటీ డైరెక్టర్ పి వినోద్ కుమార్, పి ఆర్ రాజ్ కుమార్ హాజరై మాట్లాడారు. వివిధ పరిశ్రమలలో బాయిలర్ ప్రాముఖ్యత, పరిశ్రమలలో నిర్వహణ ఉత్తమైన పద్ధతులను అవలంబించాలని వివరించారు. ఇంధనా దహనాన్ని ఆప్టిమైజ్ చేయడం వ్యర్థ వేడిని పునర్ధరించడం వల్ల నష్టాలు తగ్గించడంతోపాటు బాయిలర్ శక్తి సామర్థ్యాన్ని మెరుగు పరచవచ్చు అని తెలియజేశారు. స్కేలింగ్ను నివారించడానికి సరైన నీటి శుద్ధి సాధారణ బ్లోడౌన్ విధానాలు అవసరమని తెలిపారు. బాయిలర్ సేఫ్టీ డి వైజ్ ల సరైన నిర్వహణ, అత్యవసర విధానాలు ప్రమాదాలను నివారించడానికి సురక్షితమైన పని వాతావరణాన్ని నిర్ధారించడానికి ఆపరేటర్ శిక్షణ పొంది ఉండడం అవసరమని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం వల్ల కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగు పరచడంలో ఎంతోగానో ఉపయోగకరంగా ఉంటుందని మానవ లోపాలను తగ్గించడంలో ఆటోమేషన్ అధునాతన పర్యవేక్షణ వ్యవస్థలు డిజిటల్ నియంత్రణ పాత్ర తెలుసుకోవచ్చన్నారు. ఈ శిక్షణ తరగతులలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్ ఉపాధ్యక్షులు గంట సంతోష్ రెడ్డి, కార్యదర్శి వెంకటరమణ చౌదరి(బాబి) కోశాధికారి చిల్లం చర్ల శ్రీనివాస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పార్వతి పరమేశ్వరులస్వామి వారి కల్యాణ మహోత్సవం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మున్సిపల్ పట్టణకేంద్రంలో శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయం 48వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం శివ పంచాయతన యజ్ఞం రుద్రాభిషేకం మార్కండేశ్వర స్వామి అష్టోత్తర శతనామావళి పూజ పద్మశాలి చేనేత కార్మిక ఉత్పత్తుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు సాయంత్రం పట్టు వస్త్రాలు మంగళసూత్రం తలంబ్రాలు.శ్రీ పార్వతీ పరమేశ్వరుల స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు స్వామి వారి కళ్యాణాన్ని కన్నుల పండుగ ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో సీత సత్యనారాయణ అధ్యక్షులు భారత ఆంజనేయులు ఉపాధ్యక్షులు అంకం యాదగిరి కార్యదర్శి గుర్రం కృష్ణ సహాయ కార్యదర్శి ఇంజమూరి యాదగిరి కోశాధికారి ధర్మకర్త మండలి సభ్యులు చిక్కె వెంకటేశం వనం కృష్ణ చంద్రమౌళి మెరుగు యతినందం రామచంద్రం నగేష్ పెండం పాండు బాలమణి గుండు జయలక్ష్మి పద్మావతి శిరీష దేవాలయ ప్రధాన అర్చకులు దోర్నాల కృష్ణ పంతులు, రుద్ర పాండురంగ దేవాలయ అర్చకులు మహేశ్వరం ప్రసాద్, పంతులు బొమ్మ పాండు పంతులు, మేకల నరేందర్ పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించి, ఇండ్లను నిర్మించి ఇవ్వాలి



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

బస్వాపురం ప్రాజెక్టులో ముంపునకు గురవుతున్న బియం తిమ్మాపురం గ్రామస్తులకు ఇండ్లను వెంటనే నిర్మించి ఇవ్వాలని, నష్టపరిహారం చెల్లించాలని భూ నిర్వాసితులు కమిటీ కన్వీనర్ వల్దాస్ రాజు కాలభైరవ కోరారు. బుధవారం మండలంలోని తిమ్మాపురం గ్రామంలో భూ నిర్వాసితుల సమావేశంలో మాట్లాడారు. భూములు 1750 ఎకరాలు పూర్తిగా భస్వాపురం ప్రాజెక్టు లో ముంపునకు గురౌతున్నాయి. భూ నిర్వాసితులకు గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నష్టపరిహారం విషయంలో, గ్రామ పునర్వాసం సంబందించి అన్ని విధాలుగా అన్యాయం చేసిందన్నారు.రూ.లక్షలు ఖరీదు చేసే భూములు కేవలం ఎకరానికి రూ.15 లక్షలిచ్చి అన్యాయం చేసిందన్నారు.అదే తీరుగా ఈ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రస్తుత ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడిన మాటలు అప్పుడున్న ఆ ప్రభుత్వం మీకు న్యాయం చేస్తాలేదు.. నేను గెలిచిన నెల రోజుల లో మీ గ్రామ సమస్యలు అన్ని పరిష్కారం చేస్తానని మాట్లాడారన్నారు.ఇప్పుడు ఆ హామీని విస్మరించారన్నారు. నూతన గ్రామాన్ని హుస్నేన్ బాద్ 107 సర్వేనెంబర్‌లో చేశారన్నారు.అన్ని గుట్టలమయంగా ఉందన్నారు. వెంటనే నిధులు కేటాయించాలని, లేనిపక్షంలో భూనిర్వాసితులందరితో కలిసి, భవిష్యత్తు కార్యాచరణలు,కలెక్టరేట్‌ను ముట్టడిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పిన్నం నారాయణ, ఉడుత వీరాస్వామి,మణికంఠ,బిచ్చాలమహేష్,నవీన్, బాలు,పిన్నం గనేష్,పాండు,లక్ష్మీ అనసూయ,పద్మ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఐటీఐ భువనగిరిలో ప్రధానమంత్రి జాతీయ అప్రెంటీస్ మేళా

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యాదాద్రి భువనగిరి జిల్లాలోని విద్యార్థులకు ఈనెల 10వ తేదీన ప్రభుత్వ ఐటీఐ భువనగిరిలో ప్రధానమంత్రి జాతీయ అప్రెంటీస్ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ కేపీ.జయ తెలిపారు.అప్రెంటిషిప్ జాబ్‌మేళాలో పలు పేరుగాంచిన/ప్రసిద్ధి గాంచిన కంపెనీలు హాజరవుతున్నాయనీ, అర్హులైన విద్యార్థి, విద్యార్థినులు, తగు సర్టిఫికెట్లతో 10-02-2025 రోజున హాజరై భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని కోరారు.

ప్రభుత్వ స్థలంలో ఎర్ర జెండాలు

నవతెలంగాణ-ఆలేరుటౌను



ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పక్కన సీపీఐ ఆధ్వర్యంలో ప్రదర్శనగా వెళ్లి, ప్రభుత్వ భూమి రెండెకరాలు పేదలకు పంచాలని డిమాండ్ చేస్తూ, 8వ సర్వే నెంబర్లు అర్హులైన నిరుపేదలకు ఆ పార్టీ కొలనుపాక గ్రామ శాఖ ,ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఎర్ర జెండాలు పాతారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా నాయకులు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ పేదవాళ్ల న్యాయం జరగాలని, అప్పుడున్న ప్రభుత్వం పేదలను పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు దాటుతున్నా ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి సీహెచ్ కనకయ్య వ్యవసాయకార్మిక సంఘం నాయకులు పరుశరాములు, శాఖ కార్యదర్శి పి.రవి, పోతు ప్రవీణ్, తెడ్డు ఆంజనేయులు, ఉపేందర్, భవాని, పార్వతి, సరిత, యాదమ్మ, మంగమ్మ నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ దళిత విభాగం ఆధ్వర్యంలో సంబురాలు

నవతెలంగాణ-భువనగిరి

నిన్న ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అంశంపై ఏకసభ్య కమిషన్ సిఫార్సులను క్యాబినెట్లట ఆమోదించి అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి పెద్దలకు కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కృతజ్ఞతలు తెలిపారు . బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జగ్జీవన్‌రామ్ చౌరస్తాలో కాంగ్రెస్ ఎస్సీ విభాగం జిల్లా కమిటీ అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ బృందం చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్,కాంగ్రెస్ ఎస్సీ జిల్లా విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, రాష్ట్ర కన్వీనర్ నాగారం శంకర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కనుకుంట్ల బాబురావు, మాజీ కౌన్సిలర్లు ఈరపాక నరసింహ, పడిగెల ప్రదీప్, ఎండి సలావుద్దీన్, రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ్య, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కొండాపురం గణేష్, తుర్కపల్లి మండల అధ్యక్షులు సోన్నాయిల రఘు, నాయకులు చుక్క స్వామి, యువజన కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షులు బర్రె నరేష్, గ్యాస్ చిన్న,సేవాదళ్ పట్టణ అధ్యక్షులు డాకురి ప్రకాష్,బర్రె నరేందర్,కానుకుంట్ల రాజు పాల్గొన్నారు.

రాజపేట: బీసీ కులగనన ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ఆమోదం తెలిపిన సందర్భంగా బుధవారం మండల కేంద్రమైన రాజాపేట లోని కాంగ్రెస్ కార్యాలయంలో ముఖ్యమంత్రి, క్యాబినెట్ సబ్ కమిటీ, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఫొటోలకు కాంగ్రెస్ మండలఅధ్యక్షులు నమిల మహేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ గౌడ్, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు ఇంజ నరేష్, నమిల కేదారిగౌడ్, దూ వెంకటాపురం సత్యనారాయణ, బొంతు సుధాకర్, రావులహరిబాబు, మేడిశెట్టి సురేందర్, పాండవుల బసవరాజ్, నర్సెట్టి కనకయ్య, రఘునాథపురం అధ్యక్షులు రమేష్, గోలనుకొండ భిక్షపతి, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే హామీ విస్మరించడంతో భిక్షాటనతో నిరసన

నవతెలంగాణ-రాజపేట

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని, ఎన్నికల తర్వాత ప్రకటించిన డెడ్ లైన్‌ను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య విస్మరించారని, రైతులను, మండల ప్రజలను మోసం చేసినందుకు నిరసనగా మండల కేంద్రంలో గురువారం రాజపేట మండల రైతు జేఏసీ ఆధ్వర్యంలో భిక్షాటన కార్యక్రమం చేపట్టనున్నట్లు మండల జేఏసీ నాయకులు చిగుళ్ల బీరయ్య తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మూడు వారాలుగా రైతులు జేఏసీ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్నప్పటికీ ప్రభుత్వం ఎమ్మెల్యే స్పందించకపోవడం విచారకరమన్నారు. నమ్మి ఓట్లేసిన రైతులను మోసం చేయడం తగునా అని ప్రశ్నించారు. మండల కేంద్రంలో జరిగే భిక్షాటన కార్యక్రమానికి రైతులు, అఖిలపక్ష జేఏసీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

మృతురాలి కుటుంబానికి గౌటేలక్ష్మణ్ సాయం

నవతెలంగాణ-రాజపేట

మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కోయ లచ్చమ్మ కుటుంబానికి బుధవారం గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో గౌటే లక్ష్మణ్ రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మిత్రులు రామ్ గొల్ల శ్రీను, పెద్దోళ్ల ప్రభాకర్, కోయ కాంకేష్, కర్ణాకర్, కోయ ఉపేందర్, కోయమధు, కోయ, బాలరాజు, ఎర్రబాబు, కోయబాబు, గౌటే ప్రశాంత్, గౌటేకృష్ణ, గౌటే అరుణ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు గౌటె లక్ష్మణ్‌ను అభినందించి కృతజ్ఞతలు చెప్పారు.

పార్వతీపరమేశ్వరుల కళ్యాణ కట్నాలు. రూ.8,89,445

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

శ్రీ పార్వతీజడలరామలింగేశ్వర స్వామి దేవస్థానము, చెర్వుగట్టు నందు బుధవారము రోజున తెల్లవారుఝామున 4.00 గంటలకు శ్రీ పార్వతీపరమేశ్వరుల కళ్యాణము జరిగిన సందర్భం గా భక్తులు సమర్పించిన కట్నాలను బుధవారం సాయంత్రం లెక్కించగా రూ.8,89,445/- (అక్షరాలా ఎనిమిది లక్షల ఎనభై తొమ్మిదివేల నాలుగు వందల నలభై ఐదు మాత్రమే) వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎస్. నవీన్, పేర్కొన్నారు..ఇట్టి హుండీల లెక్కింపు కార్యక్రమంలో చీఫ్ఫెస్టివల్ ఆఫీసర్ బి. కృష్ణ , నల్లగొండ జిల్లా దేవాదాయశాఖ సహాయ కమీషనరు కె. భాస్కర్ , దేవాదాయ ధర్మాదాయ శాఖ నల్లగొండ డివిజన్ పరిశీలకురాలు బి. సుమతి, బ్యాంకు ఆఫ్ బరోడా బ్రాంచి సిబ్బంది, వివిధ దేవాలయాల డిప్యూటేషన్ సిబ్బంది దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి

ఉత్సవాల వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-అర్వపల్లి

శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను ప్రతి ఏటా లాగే ఏడు కూడా అత్యంత వైభవంగా నిర్వహించుకుందామని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. స్వామి వారి ఆలయవరణలో ఈనెల 08 నుంచి 25 వరకు అర్వపల్లిలో జరిగే శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్లను తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ బుధవారం ఆవిష్కరించారు. నిలిచిపోయిన ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారాన్ని చేసే అభివృద్ధి కృషి చేస్తానని అన్నారు. సందర్భంగా ఆయన ఉత్సవ కమిటీని ప్రకటించారు. ఉత్సవ కమిటీ చైర్మన్ గా ఇందుర్తి వెంకటరెడ్డి, ధర్మకర్తలుగా రాగి అనిల్ కుమార్, దిర్శినపు కృష్ణమూర్తి,పాశం రేఖాశ్రీధర్,బచ్చాటి ప్రవీణ్ కుమార్,ఏర్పుల వెంకన్న,దండ వెంకటరెడ్డి, నిమ్మల కుమార్ ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు అర్వపల్లి రాంబాబు, పవన్ కుమార్, గుడిపల్లి మధుకర్ రెడ్డి, కొరపిడత అవిలయ్యకుంట్ల సురేందర్ రెడ్డి, నర్సింగ వెంకటేశ్వర్లు గౌడ్,దాసరి సోమయ్య, వేల్పుల రమేష్,మహారాజు, రత్నం లక్ష్మాజీ, రత్నం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్నాక్స్ అందజేత

నవతెలంగాణ-రాజాపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం సమయంలో రాజపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, తాజా మాజీ ఉపసర్పంచ్ బెజుగాం రాజేశ్వర్ స్నాక్స్ అందజేస్తున్నారు. పరీక్షలు ప్రారంభం అయ్యేంత వరకు ప్రతిరోజు సుమారు రూ.1000 విలువైన అల్పాహారాన్ని బెజగం రాజేశ్వర్ అందజేయడం పట్ల ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంత, ఉపాధ్యాయ బృందము ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్‌తోనే బీసీలకు సామాజిక న్యాయం

నవతెలంగాణ-కోదాడ టౌన్

భారతదేశంలో ఏ రాష్ట్రం చేయని బీసీ కులగణన కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పౌరసరఫరాల ఇరిగేషన్ శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో బీసీలకు న్యాయం జరిగిందని కోదాడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు బుధవారం హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఉత్తమ్ దంపతులకు పాలాభిషేకం నిర్వహించారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది తెచ్చింది సోనియా గాంధీ అని అన్నారు. గత బీఆర్ఎస్ 10 సంవత్సరాల ప్రభుత్వ పాలనలో బీసీ కులగలనను చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ఓర్వలేక తప్పుడు లెక్కలు చూపిస్తున్నారని ప్రతిపక్షాలపై మండిపడ్డారు ఒకరోజు సర్వే చేసి చేతులు దులుపుకున్న బిఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలల కాలంలో కుల ఘణన అధికారులతో పూర్తిస్థాయిలో నివేదికను అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు కోదాడ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ బషీర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి సుందరి వెంకటేశ్వర్లు మాజీ కౌన్సిలర్లు గంధం యాదగిరి సూర్యనారాయణ ,శ్రీనివాస్ యాదవ్, మదర్, షాబుద్దీన్, బాగ్దాద్, ముసి శ్రీనివాస్ నాగిరెడ్డి షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.